

తాడిపూడి ఇసుక రీచ్‌ల పరిశీలన



తాళ్లపూడి : తాడిపూడిలోని ఓపెన్ ఇసుక రీచ్‌లను ఆర్‌డిఒ రాణి సుస్మిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఓపెన్ ఇసుక ర్యాంపుల్లో ఈనెల 15వ తేదీ వరకు ఎటువంటి తవ్వకాలు, రవాణా చేయరాదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. బోట్స్ మెన్ సొసైటీ ర్యాంపులు తప్ప ఓపెన్ రీచ్‌లు అన్నీ మూసి వేశామన్నారు. మూసివేసిన ర్యాంపుల వద్ద నిషేధిత బోర్డులు ఏర్పాటు చేయాలని, స్నానాలు నిషేధం అనే హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్‌డిఒ వెంట ఇన్‌ఛార్జి తహశీల్దార్ మోహనభారతి, ఆర్‌ఐ రామకృష్ణ, విఆర్‌ఒలు ఉన్నారు.

రూ.414 కోట్ల మేర ధాన్యం బకాయిలు

- 24 గంటల్లో సొమ్ములు జమ హామీ బుట్టదాఖలు
- వారాల తరబడి అన్నదాతల ఎదురుచూపులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కొనుగోలు చేసిన 24 గంటల్లోనే ధాన్యం సొమ్ములను రైతుల ఖాతాల్లోకి జమ చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లా పర్యటనలో పలుమార్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ హయాంలో రోజులు, నెలలు తరబడి ధాన్యం సొమ్ములు జమ అయ్యేవి కావని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో సొమ్ములు చెల్లిస్తున్నామని ఉదరగొట్టారు. తీరా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ధాన్యం సొమ్ములు రోజులు, వారాల తరబడి పెండింగ్‌లోనే ఉన్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా రూ.414 కోట్లను ఇంకా రైతులకు చెల్లించాల్సి ఉంది.

రబీ 2024-25 రైతులు పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి అన్ని రకాల ధాన్యంకు కనీస మద్దతు ధర కల్పిస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. జిల్లాలో ఈ ఏడాది రబీ సీజన్లో 1.62 లక్షల ఎకరాల్లో 1.45 లక్షల మంది రైతులు వరిని పండించారు. 5.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఏర్పాటు చేసిన 225 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నారు. చెల్లింపులు 24 గంటలు మించకుండా నేరుగా రైతుల ఖాతాలకు ప్రభుత్వం ఆన్‌లైన్ పద్ధతి ద్వారా జమ చేస్తామని తెలిపారు. తేమ శాతం 17 బదులుగా 22 శాతం వరకు తేమ ఉన్నా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టామని చెప్పుకొచ్చారు. అయితే ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల ధాన్యం రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారు. తేమ శాతం ఉన్నప్పటికీ నిబంధనల వల్ల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కంటే దళారులకే ఎక్కువ మంది



రైతులు అమ్ముకోవాల్సి వచ్చింది. నేటికీ ఆ పరిస్థితి ఉంది. ధాన్యం కొనుగోలు ఇంకా కొనసాగుతోంది.

రూ.414 కోట్లకు పైనే బకాయిలు

కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 15,200 మంది రైతుల నుంచి దాదాపు రూ.310 కోట్ల విలువైన సుమారు 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇప్పటి వరకు రూ.250 కోట్లు సొమ్ము జమ చేశారు. ఇంకా రూ.60 కోట్లకుపైనే ఖాతాల్లో జమ కావాల్సి ఉందని రైతులు వాపోతున్నారు. గత నెల 8 వరకూ సొమ్ములు జమ కాగా ఆ తర్వాత నుంచి సొమ్ములు విడుదల కావడం లేదని పలువురు రైతులు తెలిపారు. పిఠాపురం మండలం ఎఫ్‌కె.పాలెం గ్రామానికి చెందిన ముమ్మిడి మహేశ్వరరావు, మహాలక్ష్మి గత నెల 10న, ముదుగు లోవరాజు, రెడ్డి కన్యా కుమార్ 12న, పెద్దింటి వెంకట లక్ష్మి 14న, గొల్లప్రోలు మండలం ఎకె.మల్లవరం గ్రామానికి చెందిన తమిలిశెట్టి వెంకట సుబ్బారావు, పి.అత్యుతమణి గత నెల 24న, పాలపర్తి సూరయ్య 23న ధాన్యం అమ్మగా నేటికీ సొమ్ము జమ కాలేదు. ఇలా అనేకమంది ధాన్యం సొమ్ములు కోసం ఎదురు చూస్తున్నారు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తూర్పు గోదావరి జిల్లాలో జిల్లాలో 29, 541 మంది రైతుల నుంచి 3.43లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి మొత్తం రూ.789 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఇప్పటి వరకూ రైతులకు రూ.683 కోట్లు చెల్లించారు. మరనో 4,150 మంది రైతులకు రూ.106 కోట్లు చెల్లించాల్సి ఉంది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఇప్పటి వరకూ 364 కోట్లను రైతులకు చెల్లించారు. ఇంకా రూ.248 కోట్లకు పైగా డబ్బులను రైతులకు చెల్లించాల్సి ఉంది.

పెట్టుబడుల కోసం అప్పులు

గత నెలలో అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి ముద్దవ్వగా మద్దతు ధర కోల్పోయామని పలువురు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించగా రోజుల తరబడి బకాయిలు ఉండడంతో ఖరీఫ్ పెట్టుబడుల కోసం నానా అవస్థలూ పడుతున్నామని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే సీజన్ ప్రారంభం కాగా అప్పుల కోసం తిరుగుతున్నా పుట్టడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నారు.

ఎన్ని రోజులు ఎదురు చూడాలి



సుమారు రూ.5 లక్షలకు పైనే ధాన్యం సొమ్ములు పెండింగ్‌లో ఉన్నాయి. సుమారు 20 రోజులు కావస్తున్నా జమ కాలేదు. అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం రావడం లేదు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టాము. వెంటనే వేస్తే అప్పులు తీర్చుకోగా ఖరీఫ్ పెట్టుబడులు పెట్టుకోవాలి.

- రామిరెడ్డి రామచంద్రుడు, మాజీ సర్పంచ్, ఎఫ్‌కె పాలెం

18 రోజులు గడిచింది



148.6 క్వింటాళ్ల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు కేంద్రానికి తరలించాను. రూ.2 లక్షలు పైనే బకాయి ఉంది. 18 రోజులు గడుస్తున్నా నేటికీ నా ఖాతాలో సొమ్ము జమ కాలేదు. అధికారుల చుట్టూ తిరుగుతుంటే రేపో మాపో అంటూ బదులిస్తున్నారు. ప్రభుత్వం చెప్పింది ఒకటి క్షేత్రస్థాయిలో జరుగుతున్న మరొకటి. వెంటనే అధికారులు స్పందించి ధాన్యం బకాయిలను విడుదల చేయాలి.

- పెనుమల్లు వెంకట సుబ్బారెడ్డి, ఎపి.మల్లవరం

నిషేధ సమయంలో ఇసుక తవ్వరాదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నిషేధ సమయంలో ర్యాంపుల నుంచి ఇసుక తవ్వరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా స్థాయి డిఎల్‌ఎస్‌ఎ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జూన్ 1 నుంచి సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్‌ల వద్ద ఇసుక తవ్వకాలు జరుపరాదని ఆదేశించామన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిషేధ సమయంలో ఇసుక తవ్వకాలు జరిపితే సంబంధించి వ్యక్తులపై కేసులు నమోద చేస్తామన్నారు. ఆ సమయంలో సీజ్ చేసిన వాహనాలు నుంచి అపరాధ రుసుము వసూలు చేయడంతో పాటూ ఇసుకను స్టాక్ పాయింట్ వద్ద డంప్ చేసి ప్రభుత్వ నిర్మాణ, హౌసింగ్ పనులు నిమిత్తం వినియోగించి, ఆ మేరకు చర్య అనంతర నివేదిక అందించాలాన్నరు. జిల్లా ఎస్‌పి ఆధ్వర్యంలోని విజిలెన్స్ బృందం సభ్యులతో ఇసుక రీచ్‌ల్లో తనిఖీలు నిర్వహించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించేవారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్‌జిటి మార్గదర్శకాలను తప్పకుండా అమలు చేయాలన్నారు. ఇప్పటి వరకూ సీజ్ చేసిన ఇసుక ఎక్కడ డంప్ చేశారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా, తవ్వకాలకు సంబంధించి 19 కేసులు నమోదు చేసినట్లు, వాటిలో 10 వాటిపై మాత్రమే ఎఫ్‌ఐఆర్ వేయడం, మిగిలిన వాటిపై కేసులు నమోదు చేయకపోవడంపై వివరణ ఇవ్వాలన్నారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ద్వారా సీజ్ చేసిన వాహనాలు నుంచి లభ్యమైన ఇసుక ఆయా డివిజన్ పరిధిలో స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చేయాలన్నారు. అక్రమ ఇసుక రవాణా కోసం వినియోగించిన 123 వాహన చోదకులు నుంచి రూ.48 లక్షలు అపరాధ రుసుము వసూలు చేశామని అధికారులు తెలిపారు. గత వారం రోజుల్లో ఆరు వాహనాలు సీజ్ చేశామన్నారు. రెవెన్యూ, పోలీసు ఆధ్వర్యంలోనే కాకుండా ఇరిగేషన్, మైన్స్, రవాణా శాఖలు కూడా వారి వారి పరిధిలో తనిఖీలు నిర్వహించి, కేసుకు నమోదు చేయాల్సి ఉందన్నారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన 9 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ పాయింట్లు వద్ద డంప్ చేశామన్నారు.

జెసి ఎస్.చిన్నరాముడు మాట్లాడుతూ ఇసుక రీచ్ నిర్వహణ, నిషేధ సమయంలో డిసిల్టేషన్ అనుమతులు, సెమీ మెకానైజ్డ్ ఇసుక రీచ్ లు వద్ద కార్యకలాపాల్లో ఎటువంటి తవ్వకాలు లేకుండా ఏజెన్సీస్ జవాబుదారీతనం కలిగి ఉండాలనీ స్పష్టం చేశారు. అందులో భాగంగానే సంబంధిత ఏజెన్సీస్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశామన్నారు. ఈ సమావేశంలో ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్, రాణి సుస్మిత, జిల్లా మైన్స్ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రూ.37.69 కోట్లతో రోడ్లకు మరమ్మతులు

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి. - నిడదవోలు రూరల్

నియోజకవర్గంలో రూ.37.69 కోట్లతో 139.8 కిలోమీటర్ల మేర రహదారులకు మరమ్మతులు నిర్వహించామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. 26.5 కిలోమీటర్ల మేర నిడదవోలు-నరసాపురం ఆర్ అండ్ బి రహదారి మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొందరు పాత ఫోటోలతో రోడ్లపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇవ్వడం సరికాదన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే నియోజకవర్గంలో పెరవలి- కానూరు రహదారికి సహా పలు రహదారులకు ప్రతిపాదనలు సైతం పంపించామన్నారు. ఇప్పటికే పెరవలి నుండి ఉసులుమర్రు వరకు గోతులు పూడ్చామని, కానూరు - ఉసులుమర్రు, కానూరు - కలపర్రు మధ్య పనులు జరుగుతున్నాయని తెలిపారు.ప్రధానంగా టెండర్లు పూర్తి కాని కారణంగా 5 రహదారులు ప్రతిపాదన దశలో ఉన్నాయని, 4 రహదారుల పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. గత వైసిపి సర్కారు హయాంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. వాటిని తాము బాగుచేస్తున్నామని తెలిపారు.

దుర్గా కాలనీలో రేషన్ డిపో ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలంలోని కామ రాజుపేట దుర్గాకాలనీలో రేషన్ డిపోను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలనీలో 1,500 మంది వరకూ జనాభా ఉందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంఎల్‌సి చిట్టూరి రవీంద్ర హయాంలో 27వ నెంబరు రేషన్ డిపో దుర్గా కాలనీలో ఏర్పాటు చేయాలని ఆదేశించా రన్నారు. తామంతా దుర్గా కాలనీ నుంచి కామరాజు పేటకు రేషన్ కోసం వెళ్లాల్సి వస్తుందన్నారు. అంతదూరం వ్యయ ప్రయాసలతో కూడుకున్నదన్నారు. కూటమి నాయకులు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, సర్పంచ్ అడపా వెంకట్రావు చొరవ తీసుకుని రేషన్ డిపోను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

రాజ్యాంగం నిర్వీర్యానికి బిజెపి కుట్ర

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు బిజెపి కుట్ర పన్నుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టికె.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం ప్రజాస్వామ్య సంరక్షణ.. రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ బుధవారం జరిగింది. స్థానిక కోటగుమ్మం వద్ద వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీనిర్వహించారు. ప్రజలకు ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ కరపత్రాలు పంపిణీ చేశారు. మెయిన్ రోడ్డు మీదుగా ఫ్రూట్స్ మార్కెట్, గాంధీ, నెహ్రూ విగ్రహాల సెంటర్ వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తోందన్నారు. సాక్షాత్తు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ పట్ల అవమానకరంగా వ్యవహరించారన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి హిందూ రాజ్యాంగాన్ని తేవాలని బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలందరూ తిప్పి కొట్టాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. త్వరలోనే దేశానికి కాంగ్రెస్ యువ నేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ ప్రజలకు అన్ని విధాలుగా అన్యాయం చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలని కోరారు. ఈ రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాలను వివరించి వారిలో చైతన్యం తేవడానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీకి మంచి స్పందన వచ్చిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలు కొనసాగుతాయని తెలిపారు. పిసిసి ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, రాజమండ్రి సిటీ అధ్యక్షులు అబ్దుల్లా షరీఫ్, ప్రచార



ర్యాలీలో మాట్లాడుతున్న టికె.విశ్వేశరరెడ్డి

కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మోతా శారద, రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ తడాల కొండరాజు, రాజానగరం కోఆర్డినేటర్ శ్రీనివాస్ వడియార్, నిడదవోలు కోఆర్డినేటర్ కారంకి వెంకటేశ్వరరావు, నిడదవోలు సిటీ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర, పిసిసి సెక్రెటరీ చిన్నం మురళీకష్ణ, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకర్ల శ్రీ హరి బాబు, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సాగుతో రైతులకు మేలు

కొవ్వూరు : ముందస్తు సాగుతో రైతులకు మేలు చేకూరుతుందని కెవికె విస్తరణాధికారి డాక్టర్ బి.దీప్తి అన్నారు. వ్యవసాయ అధికారులు తెలిపారు. బుధవారం దొమ్మేరులో వికసిత కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఖరీఫ్‌లో అరటి, మినుము, పెసర, వరి పంటల్లో యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. భూసార పరీక్షల ప్రాధాన్యం, సేంద్రియ ఎరువు వాడకం ప్రయోజనాలు, సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. గేదెల పరిశోధన సంస్థ అధిపతి డాక్టర్ కె.ఆనందరావు పశుగ్రాసాల్లో రకాలు, పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలు వివరించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం అధికారుల బృందం అరటి, డ్రాగన్ ఫ్రూట్, చెరకు క్షేత్రాలను పరిశీలించింది. మండల వ్యవసాయ అధికారి గంగాధర్ ఇతర అధికారులు వారి వెంట ఉన్నారు.



నిరసన తెలుపుతున్న మిడ్డేమీల్స్ కార్మికులు


మిడ్డే మీల్స్ కార్మికుల నిరసన

తాళ్లపూడి : తమ సమస్యలను పరిష్కరించాలని మిడ్డే మీల్స్ కార్మికులు నిరసన తెలిపారు. మలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు శిక్షణా కార్యక్రమాన్ని బహిష్కరించి ం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ పెరిగిన రేట్లకు అనుగునంగా బిల్లులు చెల్లించాలన్నారు. గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. జీతాలు ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బిల్లులు, వేతనాలను సకాలంలో చెల్లించాలన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కోదాటి భాగ్యవతి, కష్ణకుమారి, భవాని, సీత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. డిఇఒ కార్యాలయ ఎడి వెంకటరాజు మాట్లాడారు. మెనూ ప్రకారం విద్యార్థులను భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బాలమణి, నెహ్రూజీ పాల్గొన్నారు.

తోట శ్రీరాంజీని కలిసిన పాటి రాంబాబు, వివేక్

ప్రజాశక్తి-గోకవరం

రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రటరీగా నియమితులైన, యువ నాయకులు తోట శ్రీరాంజీని వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు, తనయకులు పాటి సాయివివేక్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు అభినందనలు తెలిపారు. పూల మాలలు, శాలువాతో సత్కరించారు.



గృహ నిర్మాణాల బాధ్యత ప్రత్యేక అధికారులదే...

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

గృహ నిర్మాణాల పురోగతి బాధ్యత పూర్తిగా ప్రత్యేక అధికారులపైనే ఉందని కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డివిజన్, మండల స్థాయి ప్రత్యేక అధికారులతో గృహ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇంటి నిర్మాణం కోసం అదనపు ఆర్థిక సాయం విడుదల చేసే క్రమంలో ఆయా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ముందుకు రావడంపై నిర్ధారణ చేయాలన్నారు. ఆ మేరకు మాత్రమే గతంలో అదనపు ఆర్థిక సాయం విడుదల చేశామన్నారు. ప్రస్తుతం పెండింగ్ ఇళ్ళ నిర్మాణంపై వచ్చే వారం పురోగతిపై సమీక్షించాలన్నారు. ప్రతీ రోజు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారుని వారీగా నివేదిక అందించాలన్నారు.

జిల్లాలో 3,362 మందికి అదనపు ఆర్థిక సాయం అందించామన్నారు. వాటిలో 1,165 ఇళ్ల నిర్మాణం చేపట్టి, 912 మంది పూర్తి చేశారన్నారు. ఇంకా 2,222 గహాలపై స్టేజి కన్వర్షన్ విధానంలో దృష్టి సారించాలన్నారు. ఇంటి నిర్మాణం పురోగతిలో జిల్లా స్థాయి చివరి స్థాయిలో ఉన్న ఇద్దరు ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సస్పెన్షన్‌కి సిఫార్సు చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. జిల్లాలో 10,794 లక్ష్యం నిర్దేశించగా వాటిలో 5,957 ఇళ్లను (55.18%) పూర్తి చేశామన్నారు. జిల్లాలో 403 రూఫ్ కంప్లీట్ స్థాయిలో, 1255 రూఫ్ స్థాయిలో, 2203 లింటల్ స్థాయిలో, 5698 బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయన్నారు. అనపర్తి, కొవ్వూరు, సీతానగరం మండలం పరిధిలో పురోగతి జిల్లాలో దిగువ స్థాయిలో ఉండడంపై ఆరా తీశారు. గహ నిర్మాణ పనులకు సంబంధించి గత మూడు నెలలుగా పురోగతి లేకపోవడంపై ప్రత్యేక అధికారి, మండల అభివద్ధి అధికారి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. లబ్ధిదారులతో మండల స్థాయి అధికారులు, ప్రత్యేక అధికారులు వ్యక్తిగతంగా సంప్రదిస్తే తప్పక ఫలితాలు వస్తాయన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా హౌసింగ్ అధికారి ఎస్.భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 3,362 మందికి అదనపు ఆర్థిక సాయం విడుదల చేశామన్నారు. ఈ సమావేశంలో సిపిఒ జెడిఎల్.అప్పలకొండ, డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్.మూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కెఎన్.జ్యోతి, డిఎల్‌డిఒలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సూపర్ సిక్స్‌తో మోసం

'వెన్నుపోటు దినం'లో వైసిపి నాయకులు

ప్రజాశక్తి - యంత్రాంగం

వైసిపి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యాప్తంగా 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పలుచోట్ల ఈ ప్రదర్శనలను ఆపేందుకు విఫలయత్నం చేశారు. ప్రదర్శనల అనంతరం అధికారులకు వైసిపి నాయకులు వినతిపత్రాలను అందించారు.

రాజమహేంద్రవరంలో మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. జాంపేట ఆజాద్ చౌక్, జండా పంజా రోడ్, సూర్య హోటల్, సబ్ కలెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. బాబు ష్యూరిటీ మోసం, ఉచిత పంటల బీమాకు పంగనామం, నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తావ్ బాబూ... అంటూ నినదించారు. నల్లబెలూన్లు, ప్లకార్డులు పట్టుకుని నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. పోలీసులు బెలూన్లను, కండువాలను లాక్కున్నారు. దీంతో ఇరువురి మధ్య తోపులాట చోటుసుకుంది. ర్యాలీ అనంతరం వైసిపి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి తదితరులతో కల్సి మాజీ ఎంపీ భరత్ ఆర్‌డిఒకు వినతిపత్రం అందించారు. భరత్ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఒక్క హామీ నిలబెట్టుకోలేదు సరికదా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు.

రాజమహేంద్రవరం రూరల్‌లో వైసిపి కార్యాలయం వద్ద మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, యువజన నేత జక్కంపూడి గణేష్, చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకూ బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడారు. 'సూపర్ సిక్స్' అంటూ బూటకపు మేనిఫెస్టోను తీసుకొచ్చి అధికారం చేజిక్కించుకున్నారన్నారు. అధికారం చేపట్టిన మరుక్షణం నుంచే ఆర్థిక స్థితి బాగోలేదంటూ మానిఫెస్టోను మూలన పడేశారని విమర్శించారు. 'తల్లికి వందనం', 'ఆడబిడ్డ నిధి', 'ఉచిత బస్సు' వంటి పథకాలను అమలు చేయకుండా అక్కాచెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఉచిత గ్యాస్ ఎక్కడా కనిపించట్లేదన్నారు. జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొవ్వూరులో

వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్ జంక్షన్ నుంచి ఆర్‌డిఒ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎత్తిచూపుతూ ప్లకార్డులు, బ్యానర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన



రాజమహేంద్రవరం రూరల్‌లో ర్యాలీలో పాల్గొన్న వేణు తదితరులు

మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు ఇతర హామీలను విస్మరించారని ఆరోపించారు. కేవలం ఏడాది పాలనలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు జేబులు నింపుకోవడానికి ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ సంపద సృష్టిస్తామంటూ ఏడాదిలో రూ.1.40 లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి కోడూరు శివరామకష్ణ, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంటమణి రమేష్ బాబు, వైసిపి మండల అధ్యక్షులు వెంపాటి సురేష్ పాల్గొన్నారు.

కోరుకొండలో మాజీ ఎంఎల్‌ఎ జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడారు. సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకొచ్చి మాట తప్పినందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సూపర్ సిక్స్‌లో ఏ ఒక్క పథకాన్ని అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. తునిలో కేసులను రీ ఓపెన్ విషయం పవన్ కళ్యాణ్‌కి తెలీయకుండా జరిగిందా? అని ఆయన ప్రశ్నించారు. రాజానగరం నియోజక వర్గంలో ఇసుక, మట్టి మాఫీయాకు హద్దు లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



కోరుకొండలో...

నిడదవోలులో మాజీ ఎంఎసె జి.శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాజమండ్రి పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో మాజీ హోం మంత్రి తానేటి వనిత ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. నల్లజర్ల పోలీస్ స్టేషన్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు వెల్లంకి సుబ్రహ్మణ్యం, ఎంపిపి బంక జయలక్ష్మి. కో-ఆప్షన్ సభ్యులు మున్నాఫ్. నల్లజర్ల సర్పంచ్ పల్లి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో తండ్రీ కొడుకులకు గాయాలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మోటార్ సైకిల్‌పై వెళుతున్న తండ్రి, కొడుకులను వెనక నుంచి టాటా ఏస్ వాహనం ఢీ కొట్టడంతో గాయాలపాలయ్యారు. బుధవారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..నగర పంచాయతీ పరిధిలోని టిటిఆర్ నగర్‌కు చెందిన ఏడిద సోమరాజు, అతని కుమారుడు సుదర్శన్ కలిసి మోటార్ సైకిల్‌పై అమలాపురం వైపు వెళుతుండగా మహిపాల చెరువు సెంటర్లో వెనక నుంచి టాటా ఏస్ వాహనం ఢీకొంది. ఈ ఘటనలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు 108 అంబులెన్స్‌లో అమలాపురంలోని ఒక ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

పేలు మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కరప

వేళంగి గ్రామానికి చెందిన పెన్నాడ వీరబాబు (38) పేలు మందు పొరపాటున తాగి మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ టి.సునీత తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల ఒకటో తేదీన వీరబాబు భార్య వెంకటలక్ష్మి పిల్లల తలకు పేలు పట్టకుండా ఉండడానికి కొబ్బరి నూనెలో పేలు మందును కలిపి కెన్లీ సోడా బాటిల్‌లో పోసింది. వీరబాబు మంచినీళ్లు అనుకుని పొరపాటున పేలు మందు కలిపిన నూనెను తాగినాడు. వీరబాబు వాంతులు చేసుకోవడంతో భార్య వీరబాబుని రామచంద్రపురం ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడ జిజిహెచ్ తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం వీరబాబు మృతి చెందాడు. కరప ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు బైకులు ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - జగ్గంపేట

మల్లిశాల వద్ద బుధవారం రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. స్థానికులు కథనం ప్రకారం మల్లిసాల వైపు వెళ్తున్న బైక్ జగ్గంపేట వైపు వస్తున్న బైకు రెండు ఎదురెదుగా ఢీకొనడంతో వెంగయ్యమ్మపురం గ్రామానికి చెందిన సిహెచ్. వీరబాబు (25) మృతి చెందాడు. మరో బైక్‌పై ఉన్న రామవరం గ్రామ మాజీ సర్పంచ్ భర్త మండపాక వెంకటాచలం కాలికు గాయమైంది. ఆయనను కాకినాడ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. వీరబాబు మృతదేహాన్ని పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



బాధితులకు సరుకులు అందిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

రెండు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - అంబాజీపేట

మండలంలోని వాకలగరువు బుల్లి కాలనీలో విద్యుత్‌ఘాతంతో మంగళవారం అర్ధరాత్రి రెండు తాటాకు ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ముత్తాబత్తుల వీరవెంకట సత్యనారాయణ, దాకే వెంకటరావు కుటుంబాలు సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలారు. అమలాపురం అగ్నిమాపక అధికారి కెవి.మురళీకొండబాబు ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

బాధితులకు సరుకుల అందజేత

బుధవారం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ బాధిత కుటుంబాలను పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. బాధితుల ఇళ్ళు నిర్మాణానికి ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మద్దింశెట్టి సుబ్బారావు, ఎంపిటిసి దొరబాబు, కూటమి నాయకులు శిరిగినీడి వెంకటేశ్వరావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, ఎం.తాతాజీ, డి.సాయికృష్ణ, చిన్నం విజయారావు, కాప నాగభూషణం, చప్పిడి శ్రీనివాసరావు, పేరాబత్తుల రాము, కాసు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుసుమ వనజకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించేలా పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

ఆప్కాబ్ చైర్మన్‌కు ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి - కొవ్వూరు

ఆప్కాబ్ చైర్మన్, డిసిసిబి చైర్మెన్ నియమితులై బుధవారం బాధ్యతలు స్వీకరించిన టిడిపి ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులుని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువా కప్పి, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



కూటమి ఆధ్వర్యాన సంబరాలు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా టిడిపి, జనసేన నాయకులు పలుచోట్ల బుధవారం సంబరాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

కాకినాడ రూరల్ కూటమికి చెందిన నాయకులు కాకినాడ ఎడిబి రోడ్డు కొప్పవరంలోని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కార్యాలయంలో విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి చేసిందన్నారు. ఎంపీ సానా సతీష్ బాబు, ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ, టిడిపి నేత పిల్లి సత్యనారాయణ మూర్తి, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, టిడిపి నాయకులు తోట నవీన్, వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బోళ్ల కృష్ణమోహన్, వెన్నపు చక్రధరరావు, మేకా లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనగేష్, కొమ్మూరి శ్రీనివాసరావు, అరిగెల వెంకటేశ్వరరావు, ఎం.వరలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, బోనం తులసి పాల్గొన్నారు.

పెద్దాపురం డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు నేతృత్వంలో రామారావుపేట శ్రీప్రకాష్ స్కూల్ రహదారిలో మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. పోటీ అనంతరం విజేతలకు తుమ్మల బాబు బహుమతులు అందజేశారు

కరప కాకినాడ రూరల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలకు ఎంఎల్ఎ పంతం నానాజీ బహుమతులు అందజేశారు. జనసేన నాయకులు భోగిరెడ్డి కొండబాబు, జాయింట్ సెక్రెటరీ భోగిరెడ్డి గంగాధర్, ముద్రగడ రమేష్, పేకెటి దుర్గాప్రసాద్, యాళ్ల పండు, గొల్లపల్లి చంద్రశేఖర్, గోన అంజి, సురేంద్ర, సుందరపల్లి సత్తిబాబు, అనుకూల రాంబాబు, సైనివరపు భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేట పాత పోలీసు స్టేషన్ వద్ద జనసేన పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పెద్దాపురంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న కూటమి నేతలు

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-కాకినాడ

ప్లాస్టిక్ రహిత ప్రపంచాన్ని నిర్మించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని జిల్లా అటవీ శాఖ అధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎపి అటవీ శాఖ, నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. జిల్లాలో ఉన్న 42 పాఠశాలలు, కళాశాల నుంచి 263 విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అటవీ శాఖాధికారి డి.రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దీనికై ప్రతి ఒక్కరూ ఒక మొక్క పెంచి పెద్ద చెట్టుగా మార్చడానికి కృషి చేయాలన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయాధికారి, కార్యదర్శి పాలంకి నాగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం, వాటిని పెంచి పెద్ద చేయడం జీవితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. కాలుష్య రహిత ప్రపంచాన్ని నిర్మించడానికి పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ పోటీలలో విజేతలకు జూన్ 5న రంగరాయ వైద్య కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.కిషోర్, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఎల్.శ్రీహర్ష, సిబ్బంది ఎస్.రాజు, ఎవిఎన్.నాగేంద్ర, వి.అరుణ, కె.ప్రియదర్శిని, టి.వీర్రాజు ఫారెస్ట్ అధికారుల కె.దుర్గరామ ప్రసాద్, సి.శ్రీదీప్తి, పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని తాటిపర్తిలో బుధవారం ఆరోగ్య కేంద్రం వద్ద పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం మాతా శిశువులకు వ్యాధుల నుంచి రక్షణ, ఎంసిపి కార్డ్ ఆవశ్యకత, న్యూట్రిషన్, రక్తహీనత నివారణ, ప్రసూతి జాగ్రత్తలు, సురక్షిత ప్రసవంపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు అహ్మద్ బాషా, రజిమ్ బీమ్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

వికలాంగుల పాఠశాలలో ప్రవేశాలు

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలోని కోరంగి పంచాయతీ సీతారామపురంలో కాకినాడకు చెందిన ఉమా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో రిలయన్స్ సంస్థ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న ధీరూభాయ్ అంబానీ ఎర్లీ ఇంటర్‌వెన్షన్ ప్రత్యేక పాఠశాలలో 2025-26 విద్యాసంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు స్కూల్ ప్రతినిధి ఎం.జె. గోపాలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానసిక (బుద్ధి మాంద్యత), మాటలు రాని, మానసిక ఎదుగుదల లేని పిల్లలు, చెవిటి, మూగ, శారీరక వైకల్యాలు గల చున్నారులకు ప్రత్యేక శ్రద్ధతో శిక్షణ ఇస్తామని తెలిపారు. దీనికోసం ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలో ఉన్నారని వివరించారు. ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్ సర్వీస్‌తో పాటు యూనిఫామ్, పుస్తకాలు, భోజనం ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ కేంద్రంలో స్పీచ్ థెరఫీ, ఫిజియోథెరపీ వంటి వృత్తి విద్యల్లో శిక్షణ ఇస్తామని అన్నారు. పైన తెలిపిన లక్షణాలు ఉన్న పిల్లలను పాఠశాలకు పంపించాలని ఆయన కోరారు. మిగిలిన వివరాలకు పాఠశాల పని వేళల్లో సంప్రదించాలని గోపాలరావు అన్నారు.

జెడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా విజయలక్ష్మి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం రాయుడు విజయలక్ష్మి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తాజాగా ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌లో భాగంగా తాళ్లరేవు మండలం లక్ష్మీపతిపురంలో పని చేస్తున్న విజయలక్ష్మి సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధుల్లో చేరారు. ఇప్పటివరకు హెచ్‌ఎంగా పని చేసిన యు.మీనా మాధురి పెద్దాపురం మండలం కట్టమూరు పాఠశాలకు బదిలీపై వెళ్లారు. కాగా బాధ్యతలు చేపట్టిన విజయలక్ష్మి సిబ్బందిని పరిచయం చేసుకుని, పాఠశాలలో పదోతరగతి ఉత్తీర్ణత శాపం పెంపునకు, పాఠశాల అభివద్ధికి తనకు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ నాయకులను ఆమె పరిచయం చేసుకుని తమకు సహకారం అందించాలని కోరారు. విజయలక్ష్మికి ఉపాధ్యాయ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.

ఆసుపత్రిలో గర్భిణులకు అన్నదానం

పెద్దాపురం : స్థానిక ప్రభుత్వాసుపత్రిలో బుధవారం గర్భిణులకు పోషకాహార అన్నదానం నిర్వహించారు. మన పెద్దాపురం ఫేస్‌బుక బృందం ఆధ్వర్యంలో ప్రతి బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి వివిధ వైద్య సేవలు, వివిధ పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులకు మాతత్వం కార్యక్రమంలో భాగంగా అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మన పెద్దాపురం ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ రాయల్ చాలెంజ్ బెంగుళూరు టీమ్ ఫైనల్లో విజయం సాధించిన శుభ సందర్భంగా ఈ అన్నదానం నిర్వహించామన్నారు.

'బూటకపు హామీలతో ప్రజలకు బాబు టోపీ'

అబద్దపు హామీలతో చంద్రబాబు అధికారం చేపట్టి ప్రజలను వెన్నుపోటు పొడిచారని వైసిపి నాయకులు ఆరోపించారు. బుధవారం జిల్లావ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యాన వెన్నుపోటు దినోత్సవం నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

జగ్గంపేట జగ్గంపేట శివారు కోనేటి దగ్గర నుంచి సెంటర్ వరకూ ప్లకార్డులతో చెవిలో పువ్వులు పెట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద, తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి సమన్వయకర్త తోట నరసింహం నరసింహం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒమ్మి రఘురామ్, తోట రామ్‌జీ, వైసిపి నాయకులు తోట అయ్యన్న, రామకుర్తి జగాలు, రామకుర్తి శ్రీరామచంద్ర మూర్తి, రావుల గణేష్ రాజా పాల్గొన్నారు.

ప్రత్తిపాడు కిర్లంపూడిలో మాజీమంత్రి, వైసిపి పిఎసి సభ్యుడు ముద్రగడ పద్మనాభం నివాసం నుండి ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రత్తిపాడు చేరుకునేసరికి సిఐ సూర్య అప్పారావు, ఎస్ఐ లక్ష్మీకాంతం ర్యాలీలకు అనుమతులు లేవని అడ్డుకోవడంతో కొంతసేపు గందరగోళం నెలకొంది. కిర్లంపూడి నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ ప్రత్తిపాడు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్దకు వచ్చేసరికి పోలీసులు వెళ్లడానికి లేదని చెప్పడంతో కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పోలీసులతో శాంతియుతంగానే తహశీల్దారు కార్యాలయానికి పాదయాత్రగా బయలుదేరి వెళ్తామని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో దాట్ల సూర్యనారాయణ రాజు, సూర్యనారాయణ రాజు, గిరిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి అంగూరి లక్ష్మీ శివకుమారి, సర్పంచ్ గుడాల విజయలక్ష్మి, వెంకటరత్నం, జెడ్‌పిటిసి గొల్లు దివాణం, రామిశెట్టి నాని, చింతకాయల సత్యనారాయణ, గొల్లపల్లి సురేష్, నరాల శ్రీను, ఎనిని గోళ్ల కాంతి సుధాకర్, వాసిరెడ్డి జమీలు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు సర్పవరం జంక్షన్ వెన్నుపోటు దినోత్సవంలో పాల్గొని మాట్లాడారు. సర్పవరం జంక్షన్ నుంచి కాకినాడ రూరల్ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి, నులుకుర్తి రామకృష్ణ, మాజీ మేయర్ సరోజ, మాజీ ఎంపిపి గోపిశెట్టి పద్మజా బాబ్జి, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ, అధిక సంఖ్యలో వైసిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

పెద్దాపురం వైసిపి ఆధ్వర్యాన సామర్లకోట నుంచి ర్యాలీ ప్రారంభమై పెద్దాపురం మీదుగా ఆర్‌డిఒ కార్యాలయానికి చేరుకుంది. అనంతరం ఆర్‌డిఒ శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీనారాయణ, నెక్కంటి సాయి ప్రసాద్, జాన్ మోజెస్, పెంకే సత్యవతి, కంటే వీర్రాఘవ, సురేష్, కురందాసు సతీష్, హరిబాబు, గవరసాన సూరిబాబు, సయ్యద్ జానీ, మున్సిపల్ కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిఠాపురం వైసిపి పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ వంగా గీత స్థానిక బంగారమ్మ రావి చెట్టు సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



కాకినాడ రూరల్‌లో పాదయాత్ర చేస్తున్న మాజీ మంత్రి కన్నబాబు

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనం అందించాలని జిల్లా పరిశీలకులు డి.అచ్యుత్‌కుమార్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. భోజన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. ఎంఇఒలు సిహెచ్.సక్సేనారాజు, డి.శారదా జ్యోత్స్న మాట్లాడుతూ విద్యార్థులందరూ పాఠశాలలోనే భోజనం చేసేలా చూడాలన్నారు. మెనూను తప్పక పాటించాలన్నారు. మండల రిసోర్స్ పర్సన్ పి.వీరాంజనేయులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భోజన కార్మికులకు అవగాహన కల్పించారు. జిల్లా రిసోర్స్ పర్సన్ పి.జయలక్ష్మి వంటగది, పరిసరాల పరిశుభ్రత, గ్యాస్ వాడకంపై అవగాహన కల్పించారు. తాడిపర్రు జడ్‌పి ఉన్నత పాఠశాల కుక్ ఎ.దుర్గ మాట్లాడుతూ తమకు బిల్లులు, గౌరవ వేతనం సకాలంలో చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల నుండి మధ్యాహ్నం భోజన కార్మికులందరూ హాజరయ్యారు. భోజన కార్మికులకు వంటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు.

గోపాలపురం : నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ వెంకట్‌రాజు సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలో మిడ్డే మీల్స్ కార్మికులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒలు జి.శ్రీనివాసరావు, ఎ.మహేశ్వర రావు అధ్యక్షతన ఈ శిక్షణ జరిగింది. వంట సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు కొయ్య నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిడ్డేమీల్స్ కార్మికులకు శిక్షణ నిర్వహించారు. 82 మంది హాజరయ్యారు. పర్యవేక్షణ అధికారిగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎడి వెంకటరాజు, కొవ్వూరు ఫైర్ స్టేషన్ ఆఫీసర్ వేణు హాజరయ్యారు. భోజనం వండేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఎం.తిరుమల దాసు, కెఆర్ఎస్‌విటి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



ఉండ్రాజవరంలో శిక్షణలో పాల్గొన్న అధికారులు, కార్మికులు

రఘుదేవపురంలో అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ

ప్రజాశక్తి - సీతానగరం

రఘుదేవపురంలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. ముఖ్యంగా ఎన్‌టిఆర్ విగ్రహం వీధిలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మురుగు నీటి పైపులైను పగిలిపోవడంతో మురుగు నీరు రహదారిపైకి చేరడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో రోజుల తరబడి మురుగునీరు రోడ్లపైనే నిలిచిపోతోంది. మురుగు నీటిలోనే రాకపోకలు సాగించాల్సి వస్తుందని, తద్వారా చర్మ వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజులతరబడి నిల్వ ఉండటంతో తీవ్ర దుర్గంధం వస్తుందన్నారు. దోమల బెడద కూడా విపరీతంగా పెరిగిందన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



రోడ్డుపైకి చేరుతున్న మురుగునీరు

గుర్రపు డెక్కను తొలగించాలి

ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వాడ కాల్వలో ఉన్న గుర్రపు డెక్కను వెంటనే నిర్మించాలని రైతులు, కౌలు రైతులు కోరుతున్నారు. కాలువలో మట్టిని తొలగించడం కాకుండా గుర్రపు డెక్కను పూర్తిగా నిర్మూలించాలన్నారు. వర్షాకాలంలో వంతెనల వద్ద గుర్రపు డెక్క అడ్డుపడటంతో నీటి ప్రవాహం ఆగిపోతుందన్నారు. వర్షాలు వచ్చిన సమయంలో పంటలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అధికారులు స్పందించి కొవ్వాడ కాలువలో ఉన్న గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు.

5వ తేదీ నాటికి ఇంటింటా రేషన్ పూర్తి

ప్రజాశక్తి -కొవ్వూరు

డివిజన్లో 65 ఏళ్ల దాటిన వృద్ధులు, వికలాంగులకు ఈ నెల 5లో ఇంటింటా రేషన్ పూర్తి చేస్తామని ఆర్‌డిఒ రాణిసుస్మిత తెలిపారు. బుధవారం పట్టణంలోని 4వ వార్డులో 66 ఏళ్ల వద్దురాలు గారపాటిలక్ష్మికి ఆమె రేషన్ సరుకులను పంపిణీ చేశారు. ఒకటవ తేదీన పింఛనుతో పాటూ రేషన్ సరుకులు కూడా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొవ్వూరు డివిజన్‌లో 382 రేషన్ షాపుల పరిధిలో 65 ఏళ్ల నిండిన వారు 28,984 మంది ఉన్నారన్నారు.

బాధిత మహిళకు జనసైనికుల సాయం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వీరవరంలో నిరాశ్రయంగా జీవిస్తున్న నిరుపేద మహిళకు జనసైనికులు అండగా నిలిచారు. భర్త మరణం అనంతరం ఇల్లు కూలిపోవడంతో పూర్తిగా నిరాశ్రయురాలైన గ్రామానికి చెందిన దొడ్డవరపు సత్యవతిని ఆదుకునేందుకు వీరవరం జనసేన నాయకులు ఆదిమూలం సాయిబాబా ముందుకు వచ్చారు. ఆయన సారథ్యంలో జనసైనికులు నగదు, బియ్యం బస్తా, నెలపాటు సరిపడా కిరాణా సరుకులు, కూరగాయలు, దుస్తులు ఆమెకు అందజేశారు.

రేషన్ షాపులో తనిఖీలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలోని రేషన్ షాపు నెంబర్ 0514022లో సివిల్ సప్లయిస్ డిఎస్ఒ రాజా రమేష్‌ప్రేమ్‌కుమార్, ఎఎఎస్ఒ నాగాంజనేయులు, సిఎస్‌డి టి.సత్యనారాయణరావు తనిఖీలు చేశారు. 65 ఏళ్లు నిండిన వృద్ధులకు , వికలాంగులు, అనారోగ్య బాధితులకు 1 నుంచి 5వ తేదీ లోపు రేషన్ ఇంటి వద్దనే పంపిణీ చేయాలని, ఆదేశించారు. రేషన్ షాపుల్లో కనీస వసతులు కల్పించాలన్నారు.

రేషన్ సరుకులు సకాలంలో అందించాలి

ప్రజాశక్తి-కాజులూరు

రేషన్ సరుకులు సకాలంలో అందించి లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. బుధవారం మండలంలోని గొల్లపాలెం, కాజులూరు గ్రామాల్లో రేషన్ దుకాణాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట తహశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్, ఆర్ఐ వేగేశ్వరరావు, ఎంఎస్ఒ అనిల్ , గ్రామ రెవెన్యూ అధికారులు సత్యనారాయణ, ఈశ్వరరావు ఆదినారాయణ, రేషన్ డీలర్లు వెలుగుబంటి కొండ, తాతారావు, నున్న ప్రవీణ్ పాల్గొన్నారు.

6న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట - పిఠాపురం రోడ్‌లోని బ్రౌన్ పేట సెంటర్ నుండి కోదండరామపురం వరకు జరుగుతున్న ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాల లైన్‌లో మార్పునకు సంబంధించి అత్యవసర పనులు చేపడుతున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సామర్లకోట పట్టణంలోని పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం వాటిల్లుతున్నట్టు ట్రాన్స్‌కో ఇఇ ఎస్.ప్రభాకర్, ఎఇ రమేష్ కుమార్ తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్తు లైను విద్యుత్ స్తంభాల మార్పు కారణంగా టిడ్కో అపార్ట్మెంట్స్, పిఠాపురం రోడ్డు, 11 కెవి.జల్లూరు అగ్రికల్చర్ ఫీడర్, పిఠాపురం రోడ్డు వ్యవసాయ రైతులకు, డీఎస్సీ క్లబ్ రీడర్ పై కాకినాడ రోడ్డులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రం ప్రాంతాల్లో 6వ తేదీ విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

ఏకాపులపై ప్రేమ అనాడు ఏమైందిలి

ప్రజాశక్తి - జగ్గంపేట

అనాడు చంద్రబాబు ప్రభుత్వంలో కల్పించిన 5 శాతం రిజర్వేషన్‌ను గత జగన్ ప్రభుత్వంలో నిర్వీర్యం చేసినప్పుడు ఈ మంత్రులు ఎందుకు మాట్లాడలేదంటూ జగ్గంపేట ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబుకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, కురసాల కన్నబాబు, తోట నరసింహం దాడిశెట్టి రాజా చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఏనాడైనా కాపులకు మంచి చేయాలని చూసింది చంద్రబాబు మాత్రమే అన్నారు. నరసింహం వ్యాఖ్యలపై స్పందిస్తూ పార్టీల మారడం గురించి ఆయన, తాను మాట్లాడ కూడదన్నారు.